# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 02-08-2022

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-08-02 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2022-08-03 | 2022-08-04 | 2022-08-05 | 2022-08-06 | 2022-08-07 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 42.0 | 30.0 | 24.0 | 8.0 | 4.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 33.0 | 33.5 | 34.0 | 35.0 | 35.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 22.5 | 22.7 | 23.0 | 24.3 | 24.7 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 82 | 80 | 79 | 78 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 65 | 63 | 60 | 56 | 54 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.0 | 7.0 | 10.0 | 8.0 | 12.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 170 | 240 | 240 | 240 | 240 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగలో రసం పీల్చు పురుగులు నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

జులైలో వేరుశనగ విత్తని రైతులు ప్రత్యామ్నాయ పంటలైన సజ్జ, కంది, ఆముదము, కొర్ర, అనప వంటి పంటలను విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నాట్లు వేసే రైతులు నాటిన 3-5 రోజుల లోపల ప్రిటిలాక్లోర్ అనే కలుపు మందును 500మి.లీ. ఎకరాకు చొప్పున లేక ఆక్సడయార్జిల్ 35-50 గ్రా. ఎకరాకు చొప్పున 20 కిలోల ఇసుకలో కలిపి పొలంలో నీరు పలుచగా ఉన్నప్పుడు చల్లుకోవాలి. • ప్రతి రెండు మీటర్ల ఊడ్పుకు 20 సెం.మీ. కాలి బాటలు వదలి నాటుకోవాలి. • నాట్లు వేసేటప్పుడు నారు చివర్లు త్రుంచి నాట్లు వేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. నీటికి చొ.న. విత్తిన 20 రోజులకు మరియు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. విత్తిన 30 రోజులకు పిచికారి చేసుకోవాలి. • జూన్ నెలలో విత్తి ప్రస్తుతం పూత దశలో వున్న పంటలో జిప్సం ఎకరాకు 200 కిలోల చొప్పున సుమారు 5 సెం. మీ. లోతులో పడేటట్లు వేసి అంతరకృషి చేయాలి |
| మైజ్ | • ప్రస్తుత వాతావరణంలో ఎదిగే దశలో వున్న మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించడానికి అవకాశం వుంది. నివారణగా వేప గింజల కషాయం @ 5% పిచికారి చేసుకోవాలి (లేక) ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10-15 చొ.న. అమర్చుకోవాలి. ఎరలకు ఆకర్షించబడిన లార్వాలను నాశనం చేయాలి. • గొంగళి పురుగుల ఉధృతి ఎక్కువగా వుంటే నివారణగా లార్విన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేయాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుత వాతావరణం టమోటలో నారు కుళ్ళు మరియు ఆకు ముడత వైరస్ ఆశించడానికి అనుకూలం. నారుకుళ్ళు నివారణగా నారుమడిలో తెగులు కనిపించిన వెంటనే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. ఆకు ముడత నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |